www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -286 మంగళవారం 31 డిసెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను


ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘనంగా నివాళి అర్పించింది. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన సేవలను కొనియాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు. మన్మోహన్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు.

- మన్మోహన్‌కు శాసనసభ ఘన నివాళి
- భారతరత్న ఇవ్వాలంటూ ప్రత్యేక తీర్మానం
- ఆర్థిక రూపశిల్పి అని కొనియాడిన సిఎం రేవంత్
- మన్మోహన్ దేశ గతిని మార్చిన నేత అని మంత్రుల కితాబు



హైదరాబాద్, డిసెంబర్30ప్రజావినికిడి:
మన్మోహన్ మృతి నేపథ్యంలో తెలంగాణశాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు. మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్ఆర్ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారని సిఎం అన్నారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. **మిగతాది 2లో...**

# పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్

- రాత్రి 10 గంటల 15 సెకన్లకు నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్
- టార్గెట్, ఛేజర్ అనే ఉపగ్రహాలను మోసుకెళ్లిన పీఎస్ఎల్వీ సి-60
- డాకింగ్, అన్ డాకింగ్ టెక్నాలజీ అభివృద్ధిలో భాగంగా తాజా ప్రయోగం
- ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో సంబరాలు

శ్రీహరికోట డిసెంబర్30ప్రజావినికిడి: శ్రీహరికోటలోని షార్ రాకెట్ ప్రయోగం కేంద్రం నుంచి చేపట్టిన పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్ అయింది. స్పేస్ డాకింగ్ ఎక్స్ పెరిమెంట్ (స్పేడెక్స్) లో భాగంగా టార్గెట్, ఛేజర్ అనే జంట ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ సి-60 రాకెట్ విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ రెండు శాటిలైట్ల బరువు 440 కిలోలు. ఈ రాత్రి 10 గంటల 15 సెకన్లకు కౌంట్ డౌన్ ముగియగా, రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. కాసేపటి తర్వాత ఎలాంటి లోపాలకు తావులేని రీతిలో టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలోకి చేర్చింది. అంతరిక్షంలో స్పేస్ క్రాఫ్ట్ ల డాకింగ్, అన్ డాకింగ్ చేసేందుకుమిగతాది 2లో...



# పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా

రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్



# తిరుమల దర్శనం... తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు చంద్రబాబు అంగీకారం

చంద్రబాబుతో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సమావేశం

వారానికి నాలుగు సిఫార్సు లేఖలకు ఏపీ సీఎం అంగీకారం



# తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

2021,22 బ్యాచ్‌లకు చెందిన అధికారుల బదిలీ

కామారెడ్డి ఏఎస్పీగా చైతన్యరెడ్డి నియామకం

జనగామ ఏఎస్పీగా నియమితులైన చేతన్ నితిన్



డిసెంబర్30ప్రజావినికిడి: తెలంగాణలో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన అధికారులను బదిలీ చేసింది. ఉట్నూరు ఏఎస్పీగా కాజల్, ఆసిఫాబాద్ ఏఎస్పీగా ఎస్. చిత్తరంజన్ నియమితులయ్యారు. కామారెడ్డి ఏఎస్పీగా చైతన్యరెడ్డి, జనగామ ఏఎస్పీగా చేతన్ నితిన్, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేష్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా మౌనిక, భువనగిరి ఏఎస్పీగా రాహుల్ రెడ్డి నియమితులయ్యారు.

# గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు

సంధ్య థియేటర్ ఘటనపై పవన్ వ్యాఖ్య

గుంటూరు:డిసెంబర్30ప్రజావినికిడి: గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, సినీనటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై పవన్‌కల్యాణ్ స్పందించారు. మంగళగిరిలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నాయకుడుని, కిందిస్థాయి నుంచి ఎదిగారని కితాబునిచ్చారు. వైకాపా విధానాల తరహాలో అక్కడ వ్యవహరించలేదు. ఆ రాష్ట్రంలో బెనిఫిట్‌షోలకు అవకాశమిచ్చారు. టికెట్ ధర పెంపునకూ వెసులుబాటు కల్పించారు. ఆయన సహకారంతోనే సినిమాల కలెక్షన్లు పెరిగాయి. 'సలార్', 'పుష్ప2'వంటి సినిమాలకు భారీ వసూళ్లు వచ్చాయి. 'పుష్ప2' సినిమాకు సీఎం రేవంత్ పూర్తిగా సహకరించారు. టికెట్ రేట్ల పెంపునకు అవకాశం ఇవ్వడం కూడా చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడమే అవుతుందని అన్నారు.



# గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యం.? : కేటీఆర్



హైదరాబాద్,డిసెంబర్30ప్రజావినికిడి:
కాంగ్రెస్ ప్రభుత్వానికి గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యమో అర్థం కావడం లేదని, బీఆర్ఎస్ పాలనలో గురుకులు ఒక వెలుగు వెలిగితే ఇప్పుడు అంధకారంలో మగ్గుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్లలో ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తు ఎదిగిన గురుకులాల గౌరవం.. ఏడాదిలో ఎందుకు పడిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గురుకులాలను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టే ప్రయత్నం చేస్తున్నారా అని మండిపడ్డారు. ఇది కక్ష, శిక్ష్యా లేక నిర్లక్ష్యమా అని ఎక్స్ వేదికగా కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీశారు. మండలానికి ఒక్క గురుకుల పాఠశాలకు మాత్రమే పరిమితం చేసే కుట్ర దాగి ఉందా అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల్లో, విద్యార్థుల తల్లిదండ్రులలో అభద్రతా భావం పెంచుతున్నారా అన్నారు. ఏడాదిలో 50 మందికి పైగా విద్యార్థులు మరణించినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. ప్రతిష్ఠాత్మకంగా సీఎం నుంచి మంత్రుల వరకు కామన్ డైట్ అంటూ అట్టహాసంగా ప్రారంభించింది ఆరంభ శూరత్వమేనా అంటూ విమర్శించారు. కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శం, నేడు అంతులేని నిర్లక్ష్యమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు గురుకులాల నుండి పారిపోయే పరిస్థితికి కారణమెవ్వరని ప్రశ్నించారు.

# ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి

హైదరాబాద్‌లోమైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్ల మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్



# మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)
సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం .2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగు తున్నామంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ఫ÷నాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు' అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు.

దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తు చేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

# తిరుమల దర్శనం... తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు చంద్రబాబు అంగీకారం

### చంద్రబాబుతో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సమావేశం

### తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై చర్చ

### వారానికి నాలుగు సిఫార్సు లేఖలకు ఏపీ సీఎం అంగీకారం

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబుతో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ (టీటీడీ) బీఆర్ నాయుడు సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులను కూడా అంగీకరించాలని ఇటీవల తెలంగాణకు చెందిన పలువురు నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీటీడీ చైర్మన్... ఏపీ సీఎంతో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖపై చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. వారానికి నాలుగు సిఫార్సు లేఖలకు చంద్రబాబు అంగీకారం తెలిపారు. రెండు బ్రేక్ దర్శనం, రెండు రూ.300 దర్శనానికి సంబంధించిన లేఖలను అనుమతించేందుకు సీఎం అంగీకరించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అంగీకరించాలని నిర్ణయించారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.

### చంద్రబాబుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబుకు, టీటీడీకి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ సీఎంవో ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రజాప్రతినిధుల విజ్ఞాపన లేఖలను అనుమతించడానికి ఆదేశాలిచ్చిన చంద్రబాబు గారికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను టీటీడీ అనుమతించేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ఆ లేఖపై స్పందించిన చంద్రబాబు... టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడితో కలిసి చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు తమ నిర్ణయాన్ని తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేశారు.

# ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి

### హైదరాబాద్‌లో సత్య నాదెళ్ల మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్



హైదరాబాద్,డిసెంబర్30ప్రజావినికిడి: తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయనను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబాద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఆయన తండ్రి యుగంధర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి. ఆయన కొంత కాలం క్రితం చనిపోయారు. లో ప్రొ÷ల్ ఇష్టపడే సత్య నాదెళ్ల ఎక్కువ హంగామా చేయరు. హైదరాబాద్ వచ్చిన విషయం తెలియడంతో ప్రభుత్వ పెద్దలు ఆయనను కలవాలని ఆసక్తి చూపించడంతో అంగీకరించినట్లుగా తెలుస్తోంది. మైక్రోసాఫ్ట్ సీఈవోగా అధికారికంగా పర్యటనలకు గతంలో వచ్చారు. అప్పుడు నేరుగా మైక్రోసాఫ్ట్ ఆర్ అండ్ డీకి వెళ్లి ఉద్యోగులతో సమావావేశాలు నిర్వహించేవారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్‌లు చేయకండి

### ఈ యాప్‌లతో చాలామంది ప్రాణాలు పోతున్నాయి

### ప్రచారం చేయకండి.ఆలోచించండి..

### ప్రజలు ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడొద్దు

### టిజిఎస్‌ఆర్టీసి ఎండి విసి సజ్జనార్




హైదరాబాద్: డిసెంబర్30 ప్రజావినికిడి: బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్‌లు చేయడానికి కక్కుర్తి పడకండి అని టిజిఎస్‌ఆర్టీసి ఎండి విసి సజ్జనార్ ట్వీట్ చేశారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్లపై స్పందించిన ఆయన ట్విట్టర్‌లో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసే ఓ వీడియోను పోస్ట్ చేశారు. ఈ బెట్టింగ్ యాప్‌ల వల్ల ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకుంటున్న యాప్‌ల గురించి ప్రచారం చేయకండని ఆయన సూచించారు. రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావొచ్చని మీరు సోషల్ మీడియాలో వదిలే ఇలాంటి వీడియోల వల్ల అమాయకులు ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి వ్యసనపరులు అవుతున్నారని, బంగారు జీవితాలను చిద్రం చేసుకుంటున్నారని ఆయన తెలిపారు.అలాగే మీ స్వలాభంకోసం ప్రజాశ్రేయస్సును విస్మరించడం ఎంత వరకు సమంజసమని, సమాజ క్షేమం పట్టని మీ పెడధోరణులు క్షమించరానివి అని ఆయన మండిపడ్డారు. కష్టపడకుండానే కాసులు పోగేసుకోవాలన్న ఆలోచన అనర్థదాయమయ్యిందని యువత గుర్తించాలని ఆయన హితవు పలికారు. ఇక స్వార్థ సోషల్ మీడియాలో బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్‌లు చేసే వారి మాటలు నమ్మి చాపకిందనీరులా సామాజిక సంక్షోభాన్ని సృష్టిస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడొద్దని, ఇలాంటి సంఘవిద్రోహ శక్తులకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తూ సజ్జనార్ ఈ పోస్ట్‌ను తెలంగాణ డిజిపి, హైదరాబాద్ పోలీసులకు ట్యాగ్ చేశారు.

## న్యూ ఇయర్ వేడుకలకు

# పటిష్ట ఏర్పాట్లు

### సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత

### డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం

### అర్థరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు



హైదరాబాద్,డిసెంబర్30ప్రజావినికిడి: ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్‌ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించ నున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్థరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్లు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ క్రమంలో.. ప్రయాణికులు మెట్రో రైల్‌లో సేవ్ జర్నీ చేయాలని మెట్రో ఎండీ సూచించారు. మెట్రో రైల్ సేవలను ప్రత్యేక అకేషన్ పండుగలు టైంలో అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను పొడిగిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి మెట్రోలో తోటి ప్రయాణికులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రయాణికులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మెట్రో ఎండీ సూచించారు.

# గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు

(మొదటి పేజీ తరువాయి)
అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. చట్టం అందరికీ సమానం. ఇలాంటి



ఘటనల్లో పోలీసులను తప్పుపట్టను. భద్రత గురించే వారు ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ కూడా అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. పోనీ, సీట్లో ఆయన కూర్చొన్నాక అయినా, చెప్పి తీసుకెళ్లాల్సిందని అన్నారు. అల్లు అర్జున్ తరఫున ఎవరో ఒకరు బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉంటే బాగుండేది. ఈ ఘటనలో రేవతి చనిపోవడం నన్ను కలచి వేసింది. గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారు. మేమంతా అండగా ఉన్నామని ముందే చెప్పి ఉండాల్సింది. తమ ప్రమేయం లేకుండా తప్పు జరిగి పోయిందని విచారం వ్యక్తం చేయాల్సింది. ఈ విషయంలో ఎక్కడో మానవతా దృక్పథం లోపించింది. అందరూ రేవతి ఇంటికి వెళ్లి భరోసా ఇచ్చి ఉండాల్సింది. పరామర్శించకపోవడం వల్లే ప్రజల్లో ఆగ్రహం వచ్చింది. తన వల్లే ఒకరు చనిపోయారనే వేదన అర్జున్‌లో ఉంది' 'సినిమా అంటే టీమ్.. అందరి భాగస్వామ్యం. అల్లు అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చడం కూడా కరెక్ట్‌కాదు. తొక్కిసలాట ఘటన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలపై సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి స్పందించారు. కొన్నిసార్లు పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయి. చిరంజీవి కూడా గతంలో అభిమానులతో కలిసి సినిమాలు చూసేందుకు వెళ్లేవారు. కాకపోతే ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు' 'సినిమా పరిశ్రమలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలోని వారందరూ కూర్చొని మాట్లాడాలి. పవన్‌కల్యాణ్ అన్నారు.

# పుష్ప-2 కలెక్షన్లలో రేవంత్‌కు 14శాతం వాటా

### రేవంత్ ఎందులో గొప్పో పవన్‌కే తెలియాలి

### కేంద్రమంత్రి బండి సంచలన కామెంట్స్

కరీంనగర్,డిసెంబర్ 30(జర్నలిస్టు జర్నీ న్యూస్):
ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పరోక్షంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు గొప్పో పవన్ కల్యాణ్‌కే తెలియాలని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లుగా పవన్ కల్యాణ్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. పుష్ప -2 మూవీ కలెక్షన్లలో రేవంత్‌కు 14 శాతం వాటా ముట్టిందేమోననే అనుమానం తనకు ఉందని సంచలన ఆరోపణలు చేశారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... తెలంగాణ అసెంబ్లీ ఎందుకు పెట్టారంటే.. అల్లు అర్జున్ కోసం అన్నట్లుగా ఉందని విమర్శించారు. అల్లు అర్జున్‌కు రేవంత్‌కు ఎక్కడో చెడిందని ఆరోపించారు. ఒక వ్యక్తి గురించి ఇంతగా అసెంబ్లీలో మాట్లాడాల్సిన అవసరం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం జరుగుతోందని బండి సంజయ్ విమర్శించారు. మిషన్ల విషయంలో మంత్రుల మధ్య సఖ్యత లేదని అన్నారు. కాంగ్రెస్‌లో ఏమైనా జరగొచ్చు.. వాళ్లలో వాళ్లు ఏమైనా చేసుకోవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. 14 శాతం కమిషన్ మీదే ప్రభుత్వం బతుకుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముగ్గురు మంత్రుల బండారం బయట పెడతానని హెచ్చరించారు. బ్రోకర్లను పెట్టుకుని బిల్లులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మంత్రులందరికీ సీఎం కావాలని ఉందని అన్నారు. ఢిల్లీకి డబ్బులు పంపడం వల్లే.. సీఎం పదవి నిలబడుతోందని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకుంటే మంత్రుల కుర్చీలు కూడా ఉండవని బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం సక్సెస్

**(మొదటి పేజీ తరువాయి)**అవసరమైన టెక్నాలజీని అభివృద్ధి చేయడం ఈ రాకెట్ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. సొంతంగా ఓ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలనుకుంటున్న భారత్ కు ఈ డాకింగ్, అన్ డాకింగ్ టెక్నాలజీ ఎంతో కీలకం. ఇప్పటివరకు ఈ టెక్నాలజీ అమెరికా, రష్యా, చైనా వద్ద మాత్రమే ఉంది. ఇక, పీఎస్ఎల్వీ సి-60 ప్రయోగం విజయవంతం అయిన నేపథ్యంలో, ఇస్రో వర్గాలు సంబరాలు చేసుకున్నాయి.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 31 డిసెంబర్ 2024

# నూతన విద్యా విధానం 2020 రద్దు చేయాలి..

**ఎస్.ఎఫ్.ఐ 55వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్..**

**-పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి..**

**- ముఖ్యఅతిథిగా ఎస్.ఎఫ్.ఐ పూర్వ నాయకులు మల్లేష్, విక్రమ్..**

**-ఎస్.ఎఫ్.ఐ శంషాబాద్ మండల కమిటీ..**



ప్రజావినికిడి,(రంగారెడ్డి):
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం జెండా ను జిల్లా అధ్యక్షులు కె వై ప్రణయ్ ఎగరవేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు మల్లేష్, విక్రమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణయ్, విక్రమ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళలో ఏర్పడి ఇప్పటివరకు విద్యారంగ సమస్యల పైన అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐ అని తెలిపారు.సంక్షేమ హాస్టల్ విద్యార్థులకోసం, ప్రభుత్వ పాఠశాల, కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని తెలిపారు.దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.కానీ నూతనంగా ఏర్పడ్డ బిజెపి ప్రభుత్వం విద్యలో మతోన్మాదాన్ని, కాషాయకరణను తీసుకొచ్చి పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తుందని వారు తెలిపారు. నూతన విద్యా విధానం 20-20 తీసుకువచ్చి విద్యలో కులాన్ని,కుల వృత్తులపరంగా పాఠ్యాంశాలు చేర్పిస్తున్న పరిస్థితి ఉంది.ఈ నూతన విద్యా విధానం వలన ప్రైమరీ విద్యకు పేద విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉందని తెలియజేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థుల యొక్క జీవితాలు బాగుపడతాయని కోటి ఆశలతో ఎదురుచూస్తున్న విద్యార్థులకు నిరాశే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉంది. దాదాపు విద్యార్థులు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8700 కోట్లు పైచిలుకు పెండింగ్లో ఉన్న పరిస్థితి ఉంది ఇంతవరకు కూడా విద్యారంగం పైన స్కాలర్షిప్ల పైన ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించిన దాఖలాలే లేవు కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్



బకాయిలను విడుదల చేయాలి, అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి.అరుణ్ మండల కమిటీ సభ్యులు తరుణ్, అఖిల్,సతీష్, అనూష,ప్రవళిక, దినేష్,తనిష్క్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో బేడ బుడుగ జంగాలకు సముచిత స్థానం కల్పించాలి

## సిరిగిరి మన్నెం



ప్రజావినికిడి, (ముషీరాబాద్):
ఎస్సీ వర్గీకరణలో బేడ బుడుగ జంగాలకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని బేడ బుడుగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడుసిరిగిరి మన్నెం అన్నారు.హైదరాబాద్ సుందరయ్య విజాన కేంద్రంలో 23వ ఆవిర్భావ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సిరిగిరి మన్నెం,జాతీయ అధ్యక్షులు కొడిగంటి నర్సింహ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 ఏండ్లు గడిచినా ఇప్పటి వరకు బుడగ జంగలకు ఎలాంటి న్యాయం జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా,ఉద్యోగ రంగాలలో కూడా ప్రభుత్వం తమ కులస్తులను పట్టించుకోవడం లేదన్నారు.గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బేడ బుడగ జంగాలకు ఎకరం స్థలాన్ని కేటాయించి ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని కోరారు. 20వేల కోట్లు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి, ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి దానికి బేడ బుడజ జంగంవారిని చైర్మన్ గా నియమించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు, కర్నాటక అధ్యక్షులు అంజయ్య,టీఎస్ అధ్యక్షులు ఎడవల్లి వీరప్ప,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లెం శ్రీనివాసులు, నాయకులు రేవల్లి యాదగిరి,బేడ బుడగ జంగం అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2024 లో సత్తా చాటిన అన్న చెల్లెలు..

**బాలికల విభాగంలో రజిత పథకాన్ని సొంతం చేసుకున్న దేశపాగ అనన్య..**

**వెయిట్ లిఫ్టింగ్ 73 కేజీ కేటగిరీలో ప్రథమ స్థానం నిలిచిన దేశపాగ దేవేందర్..**







ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 30,రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన దేశపాక దేవేందర్ శ్రీలతల కూతురు దేశపాగ అనన్య శంషాబాద్ లోని డిఆర్ఎస్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతుంది.సీఎం కప్ 2024 వషు స్టేట్ ఛాంపియన్షిప్ ఏట్ కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో అండర్ 18 గర్ల్స్ (-60కేజీ ) కేటగిరిలో 27 డిసెంబర్ నుండి 30 డిసెంబర్ వరకు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో అండర్ 18 ( 60కేజీ ) బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి రజక పథకాన్ని కైవసం చేసుకుంది.
27 డిసెంబర్ నుండి 30 డిసెంబర్ వరకు ఎల్బీ స్టేడియంలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ లో అండర్ 73 కేజీ కేటగిరీలో ప్రథమ స్థానంలో ప్రథమ స్థానం నిలిచిన దేశపాగ దేవేందర్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. తల్లిదండ్రులు స్కూల్ ఉపాధ్యాయులు తోటి విద్యార్థుల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు..

**న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నాగోల్ పోలీస్ నియమ నిబంధనలు...**
**జారీచేసిన నాగోల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సూర్య నాయక్..**

ప్రజావినికిడి,(నాగోల్):
నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలని నాగోల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సూర్య నాయక్ ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు.డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది.పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**- పోలీసుల సూచనలు నిబంధనలు..**

- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.
- పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు.
- టపాసులు,డీజే లు నిషేధం.
- మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు.
- రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు.
- మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు.
- ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు.
- ఇల్లు,ప్రవేట్ ఆస్తులపై,వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరం.
- ర్యాష్ డ్రైవింగ్,బైక్ రేసింగ్,త్రిబుల్ రైడింగ్,సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం,శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.
- న్యూ ఇయర్ వేడుకలలో నిషేధిత డ్రగ్స్,గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి,మైనర్లకు మద్యం అమ్మకూడదు.
- బహిరంగ ప్రదేశాల్లో,ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.
- మైనర్లు వాహనాలు వాహనాలు ఇవ్వవద్దు.
- ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.
- న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నెంబర్స్ ఇవ్వవద్దు.

అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని నాగోల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గారు గారు హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి

# రోగుల సహాయకులకు అన్నదానం..



ప్రజావినికిడి, (నాంపల్లి): అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్. సయ్యద్ మాజిదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో సోమవారం మెహదీనవాబ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో 600 రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, సెంట్రల్ యూనియన్ క్రీడా కార్యదర్శి బొల్లిగిద్ద శంకర్, జిల్లా సభ్యులు వైద్యక్ శాస్త్ర, శ్రీధర్ నాయుడు, పిఆర్ఓ మహమ్మద్ వహీద్,క్యాన్సర్ ఆస్పత్రి అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్ సభ్యులు సాయి కృష్ణ,శివకుమార్, ఈ.ఎన్.టీ.తుమకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడద నివారణకు చర్యలు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో మాట్లాడిన ఎమ్మెల్యే శంకర్..**
**చిన్నారి విద్యార్థులు లక్కాకుల రమ్య గాయత్రీ రవళిల వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే శంకర్..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ పట్టణంలో వీధి కుక్కల బెడద నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కమిషనర్ వెంకన్న కు అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని మల్లికార్జున కాలనీకి చెందిన ఇద్దరు చిన్నారులు లక్కాకుల రమ్య గాయత్రి రవళి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మీడియా ద్వారా చిన్నారి విద్యార్థులు కుక్కల బెడద గురించి విన్నవించారు.అసెంబ్లీ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే శంకర్ వెంటనే ఈ వార్తపై స్పందించి స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో మాట్లాడారు.ఈ సందర్భంగా కుక్కల బెడద నివారణ పై కమిషనర్ వెంకన్న ఎమ్మెల్యేకు పలు విషయాలను వివరించారు.
కుక్కల బెడద నివారణకు చర్యలు కమిషనర్ వెంకన్న తీసుకుంటారని



ఈమెల శంకర్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు.ఫరూక్ నగర్ శివారులోని బొబ్బిలిచెరువు సమీపంలో కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నామని వాటికి సంబంధించిన వనరులను పరిశీలించారు. సంబంధిత డంప్ యార్డులో ఉన్న కుక్కల సంతాన నియంత్రణ కేంద్రంలో ప్రతిరోజు కుక్కలకు ఆపరేషన్లు చేయ డానికి సౌకర్యాలు ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ తెలిపారు. అందుకు సంబం ధించిన నిర్మాణాలను చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొం దించామన్నారు.వీటి నిర్వహణ కోసం యానిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా(ఏడబ్ల్యూబీఐ) మార్గదర్శకాలను పాటించా మన్నారు. కుక్కలకు ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ఇదిలా ఉండగా చిన్నారులు రమ్య గాయత్రి రవళి కోరిన



వెంటనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను నివారించేందుకు చేపడుతున్న ప్రత్యమ్నే చర్యలకు చిన్నారులు ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఉత్తమ ఉపాధ్యాయులకు చిరు సన్మానం..




ప్రజావినికిడి,(షాద్ నగర్): షాద్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గత పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు యాజమాన్యం నుంచి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.గత సంవత్సరం 2023-2024 లోని శ్రీ చైతన్య పాఠశాల 100% పాస్ పర్సంటేజ్ తో ఫరూక్ నగర్ మండలంలోని అత్యధిక స్థాయిలో నిలిచారు.15 మంది విద్యార్థులకు 10 సీజీపీఏ కైవసం చేసుకున్నందుకు గాను అలాగే ఫరూక్ నగర్ మండలంలోని 9.2% మొదటి స్థానంలో నిలిచినందుకుగాను,శ్రీ చైతన్య టెక్నో కరికులంలో స్టేట్ వైస్ గా రెండో స్థానంలో నిలిచినందుకుగాను,శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లంపాటి శ్రీధర్,చైర్మన్ శ్రీవిద్య,ఈ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ ఉపాధ్యాయులందరికీ వారి ప్రతిభకు గుర్తుగా జ్ఞాపిక అందజేసి పుష్పగుచ్ఛంతో శాలువాతోసత్కరించారు.తదుపరి విద్యార్థులందరికీ అదే స్ఫూర్తితో వారు కూడా మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలియజేశారు.దానికి తగ్గట్టు సాధనం చేయాలని ఉదయం లేచి చదవడం అభ్యాసంగా మార్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం భాస్కర్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్,కోఆర్డినేటర్ రఘుబాబు,డీన్ వీర కృష్ణ,సి బ్యాచ్ ఇంచార్జ్లు సైదులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## వంశరాజ్ ప్రతిభ పురస్కార సభ 2024 కు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు...



ప్రజావినికిడి,(హైదరాబాద్):
మీఆదరణ అభిమానం ఎల్లవేళలా ఇలానే ఉండాలని కోరుకుంటున్నాము అభినంద సభకు విచ్చేసిన వి.ప్రకాష్ కు అలాగే లోకసభ సభ్యులు ఈటల రాజేంద్ర కు అలాగే కుల బంధువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.మన కుల సంక్షేమ సంఘ భవనానికి 600 గజాల్లో ఒక ఫ్లోర్ స్లాబ్ నిర్మాణం కోసం ఈటల రాజేందర్ ని అభ్యర్దించడం జరిగింది. మన రాష్ట్ర అధ్యక్షులు ఇరిగిజ్జ మురళీ కృష్ణ అభ్యర్ధన మేరకు సానుకూలంగా స్పందించి స్లాబ్ నిర్మాణం కోసం సహాయం చేస్తున్నందుకు కుల సంఘం తరఫున ఈటల రాజేంద్ర కు ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.అనిరాష్ట్ర కార్యాలయానికి 1000 గజాల స్థలం బహుకరించిన పల్లె లక్ష్మి సత్యం కుటుంబాన్ని ఘనం గా సన్మానించాం. అందుకు కుల సంఘ సభ్యులందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.అనిఈ సందర్భంగా వారు అన్నారు.

## ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ గా నవీన్ కుమార్..





ప్రజావినికిడి,(షాద్ నగర్): ఫరూక్ నగర్ మండలం హాజీపల్లి గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ మల్లెకేరి నవీన్ కుమార్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు వ్యక్తిత్వ వికాసం పై నిర్వహించిన ట్రైయిన్ ది ట్రైనర్ కార్యక్రమంలో 45 రోజులపాటు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ శ్రీ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సికింద్రాబాద్ హెూటల్ మినర్వా గ్రాండ్ లో ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికెట్ ను అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో వ్యక్తిత్వ వికాసం పై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తూ,వారి ఎదుగుదలకు తోడ్పాటునందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథం,ప్రముఖ సినీ నటులు కేవీ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం అత్తాపూర్ సొసైటీ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ..

### సొసైటీ అధ్యక్షులు గుమ్మడి భూపాల్ రెడ్డి..
### కార్యదర్శి మంగళవారం గోవర్ధన్ రెడ్డి..
### ట్రెజరర్ పుల్లగుర్ల శ్రీకాంత్ రెడ్డి.. ఆధ్వర్యంలో విడుదల



ప్రజావినికిడి,(హైదరాబాద్):
అత్తాపూర్ సొసైటీ కి సంబంధించిన రెడ్డి సంఘం 2025 క్యాలెండర్ ను సోమవారం అట్టహాసంగా ఆవిష్కరించారు.ప్రతి ఏటా "రెడ్డి సంఘం అత్తాపూర్ సొసైటీ" క్యాలెండర్ను ఆవిష్కరించుతున్న విధంగానే 2025 క్యాలెండర్ కూడా అత్తాపూర్ సొసైటీ రెడ్డి సంఘం కార్యాలయంలో విడుదల చేశారు.రెడ్డి సంఘం అత్తాపూర్ సొసైటీ అధ్యక్షులు గుమ్మడి భూపాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మంగళారం గోవర్ధన్ రెడ్డి,ట్రెజరర్ పుల్లగుర్ల శ్రీకాంత్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బద్దం జీవిత్ రెడ్డి,మిద్దెల రాంరెడ్డి,బి రాజారెడ్డి, ఇంద్రసేనారెడ్డి,పాశం మధుసూదన్ రెడ్డి,పి. సుధాకర్ రెడ్డి,పి. రాజశేఖర్ రెడ్డి, పన్నాల విరాజన్ రెడ్డి, బి జనార్ధన్ రెడ్డి, సూర్య లక్ష్మణ్ రెడ్డి, గుమ్మడి శ్రీకాంత్ రెడ్డి, కొత్త కాపు చెన్నారెడ్డి, మేకల శ్యామ్ రెడ్డి, మిద్దెల శ్రీకాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.రెడ్డి సంఘం అత్తాపూర్ సొసైటీ అత్యంత ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల రెడ్డి సామాజిక వర్గం నాయకులు శ్రేయోభిలాషులు సొసైటీ నాయకులకు అభినందనలు తెలియజేశారు.రెడ్డి సంఘం అత్తాపూర్ సొసైటీ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ఈ సందర్భంగా పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.

## యువత క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలను సాధించాలి..

### షాద్ నగర్ డిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై బలరాం.. - కమ్మదనంలో విజయవంతం అయిన షాద్ నగర్ బ్లాక్ క్రీడలు..






ప్రజావినికిడి,(షాద్ నగర్):
యువత క్రీడా నైపుణ్యాన్ని పెంచుకుంటూ,క్రీడల్లో రాణించి దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని షాద్నగర్ పోలీస్ స్టేషన్ డిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం అన్నారు.షాద్‌నగర్ నియోజకవర్గం కమ్మదనం సోషల్ వెల్ఫేర్ మైదానంలో మై భారత్ ఎన్వైకే రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం,సోమవారం షాద్‌నగర్ స్థాయి వాలీబాల్.కబడ్డీ.100 మీటర్ల పరుగు పందెం.బాడ్మింటన్ క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ క్రిడల పోటీలను షాద్‌నగర్ డిటేక్టివ్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై బలరాం ముఖ్యఅతిథులుగా హాజరై పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.రెండు రోజుల ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఉత్సాహబరితంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో 1.చెన్నగల జాన్ స్పైకర్ టీం నందిగామ. 2.ప్రశాంత్ టీం చేగూర్ లు గెలుపొందగా కబడ్డీ క్రీడలో కమ్మదనం గ్రూపు సోషల్ వెల్ఫేర్ టీం యువతులు, పరుగు పందెంలో అబ్దుల్,గౌతమి, తరుని,ప్రతిభను కనపరచారు. బాడ్మింటన్ లో సందీప్,ఇమ్రాన్, వైశ్నవి,మేఘన. విజేతలుగా నిలిచారు. సోమవారం సాయంత్రం క్రీడల ముగింపు కార్యక్రమంలో షాద్‌నగర్ డిటేక్టివ్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఎస్సై బలరాం గారు ప్రిన్సిపాల్ విద్యులత పాల్గొని విజేతలకు బహుమతులు, ధృవీకరణ పత్రాలను, క్రీడా సామాగ్రి కిట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రతీనిది దాసరి శ్రీశైలం,పిఈటి నర్మద, బీఆర్ఎస్ యువనాయకులు రమేష్ యాదవ్,జగన్ యాదవ్,సిడి తాండ, చేగుర్. నందిగామ,షాద్‌నగర్, కమ్మదనం.కేశంపేట, క్రీడాభిమానులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## జనవరి 3న ప్రారంభం కానున్న 'నుమాయిష్'

### నాంపల్లి బిగ్గెస్ట్ ఎగ్జిబిషన్ ప్రత్యేకతలివే..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఏటా కన్నులపండుగగా సాగే 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్)కు ఏర్పాట్లు పూర్తి చేసింది తెలంగాణ ప్రభుత్వం. దేశంలోనే అతిపెద్దదైన ఈ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరం జనవరి 1న నాంపల్లి గ్రౌండ్‌లో వేడుకగా నిర్వహిస్తారు.కానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వారం రోజులు సంతాపదినాలుగా ప్రకటించడంతో ఈసారి జనవరి 3కి వాయిదా పడింది.జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌లు హాజరుకానున్నట్లు సమాచారం.హైదరాబాద్ నగరవాసులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలకు ఎంతో ఇష్టమైన ఎగ్జిబిషన్ నుమాయిష్‌కు.. జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతి లభించింది. ప్రతి సంవత్సరం కనీసం 25 లక్షల మంది సందర్శకులు ఈ ప్రదర్శనకు తరలివస్తుంటారు. షెడ్యూల్ ప్రకారం ఏటా 46 రోజుల పాటు సాగే ఈ ప్రదర్శన ఈసారి 44 రోజులే జరగనుంది.ఇప్పటికే నాంపల్లి గ్రౌండ్స్‌లో ఎగ్జిబిషన్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు నిర్వాహకులు. నుమాయిష్ ద్వారా ఈసారి 10వేల మంది లబ్ది పొందబోతున్నారు.నాంపల్లి గ్రౌండ్స్‌లోని 26 ఎకరాల్లో ఏర్పాటు అయ్యే నుమాయిష్‌లో.. ఈసారి దాదాపు 2300 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి.ఇందులో కళాత్మక వస్తువులు, వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్స్,పిల్లలకు టాయ్స్,ప్లే థీమ్స్,ఫుడ్ కోర్టులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు ఇంకా రకరకాల వస్తువులు ప్రదర్శిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ,ప్రైవేటు వ్యాపారులు ఈ ఎగ్జిబిషన్‌లో స్టాళ్లు నిర్వహిస్తుంటారు. ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న వారికి స్టాళ్ల కేటాయింపు పూర్తయినట్లు ఎగ్జిబిషన్ నిర్వాహకులు వెల్లడించారు.నుమాయిష్‌లో ఈసారి కొన్ని ప్రత్యేకతలు ఉండబోతున్నాయి. అవేంటంటే, జనవరి 6న మహిళలకు, జనవరి 31న పిల్లలకు స్పెషల్ డేలుగా కేటాయించారు. వాటర్‌కలర్ పెయింటింగ్స్,రంగోలి, ఫ్లవర్ అరేంజ్‌మెంట్స్, మెహందీ పోటీలు ఉండనున్నాయి. సందర్శకులు ఎంట్రీ అయిన 45 నిమిషాల వరకూ ఉచిత వైఫై సదుపాయం కల్పించనున్నారు నిర్వాహకులు. 'ఎగ్జిబిషన్ యాప్' ద్వారా ముఖ్యమైన సమాచారం తెలుసుకోవచ్చు. ఇంకా,సందర్శకుల సేఫ్టీ దృష్టిలో పెట్టుకుని హెల్త్‌కేర్ ప్రైమరీ సర్వీసెస్ ఉండనున్నాయి. నుమాయిష్ వెళ్లేవారి కోసం ప్రత్యేక బస్సులు నడపనుంది.మెట్రోలో వెళ్లాలనుకునేవారు గాంధీభవన్‌లో దిగి అక్కడి నుంచి 5 నిమిషాల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ చేరుకోవచ్చు.ఎంట్రీ టికెట్ ధర రూ.50లుగా నిర్ణయించారు. పిల్లలకు ఉచితం.శని, ఆదివారాల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి 11 గంటల వరకూ తెరిచి ఉంటుంది.మిగిలిన రోజుల్లో రాత్రి 10.30 వరకూ ఉంటుంది. మహిళల కోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసింది ప్రభుత్వం..

## ఫంక్షనల్ మెడిసిన్ పై ఎం.ఎన్.ఆర్. హెూమియోపతిక్ వైద్య కళాశాలలో సైంటిఫిక్ సెషన్..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
సోమవారం రోజు న కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ లో భాగంగా ఎం.ఎన్.ఆర్. హెూమియోపతిక్ మెడికల్ కాలేజీలో హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (హెచ్.ఎం.ఏ.టి) సహకారంతో 'ఫంక్షనల్ మెడిసిన్ అండ్ ఇంటిగ్రేషన్ ఇన్ థెరప్యూటిక్స్ ఆఫ్ ది డే'అనే అంశంపై సైంటిఫిక్ సెషన్ ను నిర్వహించారు. ముందుగా దీప ప్రజ్వలన చేసి హెూమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ అదేవిధంగా ప్రముఖ హెూమియోపతి వైద్యుడు డా:జి.భరత్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొదట ఎం.ఎన్.ఆర్ హెూమియోపతిక్ మెడికల్ కళాశాల డైరెక్టర్,ప్రొఫెసర్ డా:మణిలాల్ అధ్యక్షతనవైద్యులను,వైద్య విద్యార్థులను ఆహ్వానించగా , హెూమియోపతిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.పి. వెంకటేశ్వర్ రావు సందేశాన్ని అందించిన తరువాత ఉదయం సెషన్ లో 'ఓజోన్ థెరపీ పై డా:మిల్లి షా మోడరన్ స్కర్వీ.. విట్.సి' పై డాక్టర్.ఎ.శ్రీకుమార్, అలెర్ట్,యాక్టివ్,అలైవ్ ఏ100 పై డా.దిగంబర్ నాయక్ మరియు నాన్ ఇన్వసివ్ కార్డియాలజీ లో ఇ.ఇ.సి.పి గురించి డా:ఎస్.ఎస్.సిబియా ప్రెజెంటేషన్‌లు జరిగాయి.
హెచ్.ఎం.ఎ.టి తరపున సాంకేతిక సలహాదారుడు డా:సి.వి.స్వామి ప్రెజెంటేషన్ల పై విశ్లేషణ చేసి వక్తలను అభినందించారు. రెండవ సెషన్,హెచ్.ఎం ఏ.టీ అధ్యక్షుడు డా:కె.గోపాలకృష్ణ స్వాగతోపన్యాసంతో డా:జి.భరత్‌రెడ్డి స్మారకోపన్యాసం జరిగింది.ప్రధాన కార్యదర్శి , డా:జి.దుర్గాప్రసాద్ రావు డా:జి.భరత్ రెడ్డి స్మారక ప్రసంగం గురించి పరిచయం చేసారు.ఈ సెషన్‌లో డా.ప్రవీణ్ సక్సేనా ఆరోగ్యం పై'ఎలక్ట్రో మాగ్నెటిక్ రేడియేషన్ ప్రభావం.. అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం డా:సుధా చెప్యాల ఫంక్షనల్ మెడిసిన్ వి ఎస్ మోడ్రన్ మెడిసిన్ పైవివరాణాత్మక ప్రసంగం చేశారు. చివరగా, ఐ.సి.ఆర్.హెచ్ ( హెచ్.ఎం. ఎ .టి ) డైరెక్టర్ డా.వేణుగోపాల్ గౌరి ప్రజెంటేషన్‌ల సారాంశంతో సెషన్‌ను ముగించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.ఎ.టి సంయుక్త కార్యదర్శి, డా:గౌతం రాళ్ళబండి, గౌరవ కన్సల్టెంట్ డా:హర్షిత పూరే,ఇతర సభ్యులు,ఎం.ఎన్.ఆర్ హెూమియోపతిక్ మెడికల్ కళాశాల డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థిని,విద్యార్థులు ఇతర వైద్యులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# దేశాన్ని అభివృద్ధి బాట పట్టించిన గొప్ప నాయకుడు

## అసెంబ్లీలో డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప తీర్మాణం సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

ప్రజావినికిడి,(హైదరాబాద్):
స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ చెప్పినట్టు..ఆయన ప్రపంచం మెచ్చిన ఆర్థికవేత్త, సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి బాట పట్టించిన గొప్ప నాయకుడు.ఎన్నో అద్భుతమైన చట్టాల రూపకర్త, ఇవన్నీ ఒకెత్తయితే..

- రాజకీయాల్లో ఉండే నాయకులు ఎంత హుందాగా వ్యవహరించాలో చెప్పిన అరుదైన నాయకుడు స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్.
- ఇవ్వాల రాజకీయ నాయకులు.. హిందువులు, ముస్లీంలు,క్రిస్టియన్లు అని మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నారు..కానీ,
- ఆయన సిక్కుగా తలపాగ ధరించినా.. ఈ దేశమంతా ఆయన మా ప్రధాని అని భావించింది తప్పితే..ఆయనలో ఈ దేశం మతం చూడలేదు. అది నిజమైన భారతీయత..
- ఒక్కమాటలో చెప్పాలంటే..స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్..నిజమైన దేశభక్తికి జెండాలాంటి నాయకుడు.
- ప్రధాని పదవిలో ఉన్నా.. ఇంటి నుంచి సద్ది తెచ్చుకొన్న సామాన్యుడు.
- కేంబ్రిడ్జ్ లో ఎకనామిక్స్ లో ఆనర్స్ చేసినా ఏ రోజు ఆడంబరాలు ప్రదర్శించని గొప్ప నాయకుడు.
- ఈ దేశానికి ఏం కావాలో వారికి తెలిసినంతగా మరే నాయకుడికి తెలియదంటే అతిశయోక్తి కాదు.
- 1991 లో ఈ దేశం.. బంగారం కుదవబెట్టి అప్పు చేయకపోతే నడవదు అనే స్థితి నుంచి..4 (3.89) ట్రిలియన్లతో ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థికశక్తిగా మలిచిన ఘనత కేవలం మన్మోహన్ సింగ్ గారిదే అంటే ఆశ్చర్యం అక్కరలేదు.
- 1991 లో విదేశీ వస్తువుల కొనుగోలు శక్తిలో ప్రపంచంలో చివరి స్థానంలో ఉన్న భారత్ ను 2014 నాటికి 3వ స్థానానికి చేర్చారు. 2014 నుంచి ఇప్పటికి అదేస్థానంలో ఉంది.
- నేను యాక్సిడెంటల్ ప్రధానినే కాదు, యాక్సిడెంటల్ ఆర్థిక మంత్రినికూడా అని తనపై తానే చలోక్తులు విసురుకున్న నిగర్వి డాక్టర్ మన్మోహన్ సింగ్.

ప్రధాన మంత్రిగా (2004%-2014)
%2004 నుండి 2014 వరకు ప్రధానిగా రెండు దఫాలు పదవీ బాధ్యతలు చేపట్టి ఎన్నో రంగాలలో దేశాన్ని ముందుకు నడిపించారు.

- ఈ పది సంవత్సరాల కాలంలో భారతదేశ జీడీపీ వృద్ధి రేటు 8-9% వరకు చేరింది, ఇది ప్రపంచంలోనే అత్యధికం.
- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను ప్రవేశపెట్టి గ్రామీణ ఉపాధి అవకాశాలు పెంచారు.- భారత్‌లో ఆహారభద్రతాచట్టం అమలు చేసి పేదలకు ఆహార భద్రతను అందించారు.
- ఇక్కడ ఒక విషయం చెప్పాలి.. మన్మోహన్ సింగ్ జీవితంపై వారి కూతురు దామన్ సింగ్ గారు రాసిన "స్ట్రిక్లీ పర్సనల్" ఒక విషయం చెప్పారు.



- మన్మోహన్ సింగ్ గారు కేంబ్రిడ్జ్ లో చదువుకునేటప్పుడు డబ్బులు లేక భోజనం మానేసి చాక్లెట్లు తిని రోజు గడిపేవారట.
- సమాచారహక్కు చట్టం తీసుకువచ్చి పాలనావ్యవస్థలో పారదర్శకతకు బాటలు వేశారు.
- విద్యా హక్కు చట్టం తీసుకువచ్చి సామాన్యులకు నాణ్యమైన విద్య అందించాలని కృషి చేశారు.
- అమెరికాతో పౌర అణు ఒప్పందంకుదిర్చడం, ఇది భారతదేశం యొక్క అణు శక్తి అభివృద్ధికి మార్గం చూపింది.
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశ ప్రతిష్టను పెంచి, దేశాన్ని %+%20 దేశాల కూటమిలో కీలక సభ్యదేశంగా మార్చారు.
- భారతదేశంలో ఐటీ, టెలికామ్ రంగాలలో వేగవంతమైన అభివృద్ధికి దోహదపడ్డారు.
- విద్య రంగంలో ఉన్నత విద్యకు ప్రాధాన్యం ఇచ్చి ఐఐటీలు, ఐఐఎంలు వంటి ఉన్నత విద్యా సంస్థలను నెలకొల్పారు.- ఆధార్: యూనిక్ ఐడెంటిఫికేషన్ పథకానికి పునాది వేసి ప్రజల డిజిటల్ గుర్తింపుకు దోహదం చేశారు.- జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రిన్యూవల్ మిషన్ పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రయత్నించారు.
- పార్లమెంట్ సాక్షిగా నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ధర్నాలో పాల్గొంటే స్వయంగా వారు మా మధ్యలో కూర్చొని మాతో ఫోటో దిగారు.
- తెలంగాణ సాధనలో వారు అందించిన సహకారం ఎప్పటికి మరచిపోలేము
- వారు ఈ దేశానికి చేసిన అసమాన్యమైన సేవలను ఎప్పటికి గుండెల్లో పెట్టుకుంటుంది.

డాక్టర్ మన్మోహన్ సింగ్,ఎంతో నిబద్ధతతో, రాజ్యాంగం,ప్రజల పట్ల ఎంతో బాధ్యతతో ఉండేవారు.స్వపక్ష, విపక్ష పార్టీలు, సభ్యులు అన్న తేడా లేకుండా అందరిని ఆదరించేవారు. తన జీవితమంతా దేశసేవకు అంకితం చేసిన గొప్ప నాయకుడు డా. మన్మోహన్ సింగ్
వారు లేని లోటు తీర్చలేనిది

యువతకు స్ఫూర్తిగా నిజాయితీకి నిలువుటద్దమైన మన్మోహన్ సింగ్ విగ్రహాల్ని అన్ని జిల్లా కేంద్రాల్లో ఆవిష్కరించాలి.
ఆనాడు ప్రతిపక్ష నాయకులతో మాట్లాడి, ఒప్పించి తెలంగాణ ఏర్పాటులో కీలక భూమికపోషించారు
అలాంటి నాయకుని విగ్రహం తెలంగాణ వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను.

- అయన స్వర్గస్తులైన తర్వాత నేను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు పార్లమెంట్ ముందు ధర్నా చేస్తుంటే.. 90 యేండ్ల వయసులోను మా మధ్యన కూర్చుండి నిరసన తెలిపిన ఫోటో చూస్తే కన్నీళ్లు వచ్చాయి.

# ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి

### వైద్య,విద్యారంగంలో మోడల్‌గా నిలుపుతా
### - చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి కృషి
### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

ఖమ్మం,డిసెంబర్30ప్రజావినికిడి:
ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైద్య, విద్యా రంగంలో మోడల్‌గా నిర్మాణం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగర వాసులకు పర్యాటక ఆహ్లాదం కోసం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం నగరం చుట్టూ నేషనల్ హైవేలతో రింగ్ రోడ్ నిర్మాణానికి వెసులుబాటు కల్పిస్తామని అన్నారు. హైదరాబాద్ ఓ.అర్.ఆర్ మాదిరిగా ఖమ్మానికి రింగ్ రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించారు. ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం మారుతుందని అన్నారు. తన చిరకాల కోరిక గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడమని ఉద్ఘాటించారు. వచ్చే ఆగస్ట్ 15వ తేదీ నాటికి యాతాల కుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి, అశ్వారావుపేటకు సాగునీరు అందిస్తామని తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి నీళ్లు వస్తాయని తెలిపారు. సీతమ్మ సాగర్ పూర్తయితే పోలవరం టూ



సీతమ్మ సాగర్ అక్కడ నుంచి సమ్మక్క సాగర్ ఆ తర్వాత మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజ్ వరకు నౌకాయానం ప్రతిపాదన ఉందని అన్నారు. 500 ఎకరాల్లో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను ఏకో పార్క్‌లా అభివృద్ధి చేస్తామని అన్నారు. చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లాపై రోప్ వే ఏర్పాటు చేస్తామన్నారు. లకారం ట్యాంక్ బండ్ వద్ద శిల్పారామం ఏర్పాటు ప్రతిపాదన ఉందని చెప్పారు. మున్నేరు వరద గండం లేకుండా రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు కోసం డ్రైనేజ్ నిర్మాణం చేపట్టామన్నారు. రఘునాథపాలెం దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ సాగర్ కెనాల్‌పై లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి రోజున మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తన పదవి కాలంలోనే పూర్తి చేయాలనేది తన కోరిక అని ఉద్ఘాటించారు. ప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరానికి కేబుల్ బ్రిడ్జి ఐకానిక్‌గా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రికి రైల్వేలైన్ ఏర్పాటుతో భక్తులకు, పర్యాటకులకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుపై నిపుణులు నివేదిక తయారు చేస్తున్నారని చెప్పారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజాదీవెనలతో తనకు సేవ చేసే భాగ్యం దక్కిందని అన్నారు. తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# న్యూ ఇయర్ వేడుకలకు ముందే కలకలం

## పబ్‌లో డ్రగ్స్‌తో పట్టుబడ్డ 8మంది

హైదరాబాద్,డిసెంబర్30ప్రజావినికిడి: హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలకు అంతా సిద్ధమవుతున్న వేళ.. మరోసారి డ్రగ్స్ మహమ్మారి వెలుగు చూసింది. న్యూ ఇయర్ టార్గెట్ గా విచ్చల విడిగా డ్రగ్స్ సరఫరా అవుతోంది. ఈ క్రమంలో న్యూ ఇయర్ వేడుకల కోసం క్రాక్ అరేనా అనే పబ్ డ్రగ్స్ పార్టీ అరెంజ్ చేసింది. గచ్చిబౌలి పరిధిలోని ఓ ఈవెంట్‌లో డీజే పార్టీలో డ్రగ్స్ లభించింది. పార్టీకి వచ్చిన 8 మందికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. గచ్చిబౌలిలోని క్రాక్ అరేనా పబ్‌లో బెమ్ బూమర్ షో సందర్భంగా నిన్న వీరంతా అటెండ్ అయ్యారు. తనిఖీల్లో ఎనిమిది మంది డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. నిందితులను గచ్చిబౌలి పోలీసులకు టీజీ న్యాబ్ పోలీసులు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బెమ్ బూమర్ ప్రముఖ జర్మన్ డీజే ప్లేయర్.. ఇతని షోలు ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయ్యాయి. న్యూ ఇయర్ సెలబ్రేషన్ లో భాగంగా.. ఈనెల 27న కోల్‌కతా, 28న ఢిల్లీలో షోలు జరిగాయి. ఆదివారం (29న) హైదరాబాద్‌లో ఈవెంట్ జరిగింది. ఈరోజు గోవాలో నిర్వహిస్తున్నారు. జనవరి 4న బాలిలో బెమ్ బూమర్ షోలు జరుగనున్నాయి




# రైతులతో చర్చలకు సిద్ధమైన కేంద్రం

## జనవరి 3న చర్చలకు సుప్రీం ఆదేశం

న్యూఢిలీడిసెంబర్30ప్రజావినికిడి:
రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది. ఎస్‌కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్‌కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమిందర్ సింగ్ పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్‌తో వందేభారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

# ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణ

## ఏడాదైనా కనికరించని కాంగ్రెస్ అధిష్టానం -నిరాశలో ఆశావహులు

హైదరాబాద్,డిసెంబర్30ప్రజావినికిడి:
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నది. తర్వాత మంత్రి వర్గ విస్తరణ రేపుమాపు ఉంటుందంటూ ఏడాదికాలంగా వినిపిస్తున్నా..ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటనా లేదు. ఢిల్లీకి ఎన్ని చక్కర్లు కొట్టినా సిఎం రేవంత్‌కు మోక్షం కలగడం లేదు. ఆయన అభ్యర్థనలను అధినేతలు పట్టించుకోవడం లేదు. మంత్రి పదవిపై ఎమ్మెల్యేలు ఎన్నో ఆశలు పెట్టుకోగా.. సాగదీత పరిస్థితిలో రోజుకొకరు తెర మీదకు వస్తున్నారు. రేసులో నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారు.త్వరలో మంత్రివర్గ విస్తరణ అంటూ వార్తలు వస్తుండడం..టీవీ సీరియల్‌ను తలపిస్తున్నాయని ఆ పార్టీ నేతలే గుసగుసలాడుకోవడం గమనార్హం.మంత్రి పదవిని ఆశిస్తున్న వారంతా కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలు తీవ్రంగా ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడాదిగా ఇదే విషయమై ఢిల్లీ దాకా పైరవీలు చేస్తున్నారు. రోజుకొకరు తెర మీదికి వచ్చి మంత్రి పదవిని ఆశిస్తున్న నేపథ్యంలో పోటీ రోజురోజుకూ పెరుగుతున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఆశించడం తప్పేం కాదన్నట్లుగా ఏఐసీసీ దాకా మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవడం



గమనార్హం. దీంతో మొదటి జాబితాలోనే పేరున్న వారిలో ఈ కొత్త పరిణామాలు ఒకింత ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూస్తుండగానే ఏడాది కాలం కరిగి పోయింది. మంత్రి పదవిని ఆశిస్తున్న వారంతా కళ్లలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలు తీవ్రంగా ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏడాదిగా ఇదే విషయమై ఢిల్లీ దాకా పైరవీలు చేస్తున్నారు. రోజుకొకరు తెర మీదికి వచ్చి మంత్రి పదవిని ఆశిస్తున్న నేపథ్యంలో పోటీ రోజురోజుకూ పెరుగుతున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరుగుతోంది.ఆశించడం తప్పేం కాదన్నట్లుగా ఏఐసీసీ దాకా మంత్రి పదవి కోసం ఎమ్మెల్యేలు కాని వారు కూడా దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. దీంతో మొదటి జాబితాలోనే పేరున్న వారిలో ఈ కొత్త పరిణామాలు ఒకింత ఇబ్బందికి గురి చేస్తున్నాయి. చూస్తుండగానే ఏడాది కాలం కరిగి పోయింది. ప్రభుత్వం వస్తే పదవి గ్యారంటీ అని కొందరు మొదట్నుంచి ఆశిస్తూ వస్తున్నారు. కానీ అందుకు విరుద్ధమైన పరిస్థితి ఇప్పుడు ఎదురవుతోంది. ఏకంగా దళిత సామాజిక వర్గం కోటాలో మంత్రి పదవిని ఆశిస్తున్నట్లు కొందరు చెప్పుకుంటున్నాయి. ఇలా ఎవరికి వారు మంత్రి పదవి కోసం తలబడుతుండడంతో రాజకీయం రసవత్తరం గా మారింది. 2024 సంక్రాంతి నుంచి మొదలైన ఈ పోటీ 2025 సంక్రాంతి వస్తున్నా ముగింపు కార్డు మాత్రం పడలేదు. 2023, డిసెంబర్ 7న పది మంది మంత్రులతో కలిసి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఇక బోధన్ నుంచి సీనియర్ నేత సుదర్శన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో ఇద్దరు నేతలు మంత్రి పదవి కోసం విన్నపాలు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. కామారెడ్డి జిల్లా నుంచి ఎల్లారెడ్డి, జుక్కల్ శాసనసభ్యులు ఇరువురు తొలిసారి అసెంబ్లీకి ఎన్నుకోబడ్డారు. పీసీసీ చీఫ్‌గా పార్టీ పదవిని దక్కించుకున్న మహేశ్‌కుమార్ గౌడ్ సైతం బీసీ కోటాలో మంత్రి పదవి అడిగినట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. షబ్బీర్ అలీ సైతం తన చివరి రాజకీయ మజిలీలో మంత్రి యోగం కోసం మైనార్టీ కోటాలో పట్టుబడుతున్నాడు. మొత్తానికి ఉమ్మడి జిల్లా రాజకీయాలను ప్రభావితం చేసే మంత్రి పదవి కోసం కాంగ్రెస్‌లో భారీగా పోటీ నెలకొంది.

# మల్లన్న సేవలో గవర్నర్ సతీమణి

నంద్యాల,డిసెంబర్30 ప్రజావినికిడి:
శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి అమ్మవార్లను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సతీమణి సుధాదేవ్ వర్మ సోమవారం దర్శించు కున్నారు. ముందుగా గవర్నర్ భార్యకి శ్రీశైలం ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు ఆలయ ప్రధాన ద్వారం వద్ద ఆలయ మర్యాదలతో వేద పండితులు, అర్చక స్వాములతో ఘన స్వాగతం పలికారు. అలాగే ఆలయ ప్రాంగణంలో సందర్శించిన అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఆశీర్వచనము చేయగా ఆలయ ఈవో స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని గవర్నర్ సతీమణి కి అందజేశారు.





# వైవిధ్యభరితమైన పాత్రలో వస్తున్న అనుష్క 'ఘాటీ'

కెరీర్ బిగినింగ్‌లో గ్లామర్ పాత్రల్లో ఓ వెలుగు వెలిగింది అనుష్క. అయితే.. 'అరుంధతి' తర్వాత ఆమె నుంచి రెగ్యులర్ గ్లామర్ పాత్రలు కాకుండా, అభినయానికి ఆస్కారమున్న పాత్రల్నే ఆడియన్స్ ఆశించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో ఆమె చేసిన వేదం, బాహుబలి ఫ్రాంచైజీ, రుద్రమదేవి, సైజ్ జీరో, భాగమతి, నిశ్శబ్దం, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాలు ఆమెను నటిగా గౌరవప్రదమైన స్థానంలో కూర్చోబెట్టాయి. ఆ వరుసలో ఆమె చేస్తున్న మరో వైవిధ్యమైన సినిమానే 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ఉత్తరాంధ్ర గంజాయి తోటల నేపథ్యంలో సాగే విభిన్న కథాచిత్రమని తెలుస్తున్నది. ఇందులో అనుష్క పాత్ర ఊహలకు అతీతంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన టీజర్‌లో.. అనుష్క బస్‌లో ఓ వ్యక్తిని మర్డర్ చేసే సన్నివేశం సినిమాపై అంచనాలు పెంచేసింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయింది. ట్కక్లైమాక్స్ షూట్ మాత్రమే మిగిలివుంది. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా నడుస్తున్నది. జనవరి చివరివారం నుంచి ట్కక్లైమాక్స్ షూట్ ఉంటుందని తెలుస్తున్నది. ఏప్రిల్ 18న చిత్రాన్ని విడుదల చేయనున్నారు. సాయిమాధవ్ బుర్రా ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్న విషయం తెలిసిందే.

# పవన్ కళ్యాణ్‌ను కలిసిన దిల్‌రాజ్

## గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్‌కు పవన్‌కు ఆహ్వానం




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకం కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ప్రీ రిలీజ్ వేడుకను ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించబోతున్న విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను టీం ఇన్‌వైట్ చేయనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే ఇదే విషయంపై నిర్మాత దిల్ రాజు నేడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో మంగళగిరి జనసేన కార్యాలయంలో భేటీ అయ్యాడు. దిల్ రాజు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా పవన్ రావాలని దిల్ రాజు కోరడంతో జనసేనాని ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకను జనవరి 04న రాజమండ్రిలో నిర్వహించబోతున్నట్లు సమాచారం.

# తండ్రి వర్ధంతికి చిరంజీవి నివాళి



టాలీవుడ్ సీనియర్ నటుడు చిరంజీవి తండ్రి వెంకట్రావు వర్ధంతి. ఈ సందర్భంగా మెగాస్టార్ తన ఇంట్లో తండ్రికి నివాళి అర్పించారు. ఆయన పేరిట ప్రత్యేకంగా పూజలు చేయించారు. తన తల్లి అంజనా దేవి, భార్య సురేఖ, సోదరుడు నాగేంద్రబాబు దంపతులతో కలిసి చిరు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం తాలూకు ఫొటోలు, వీడియోను ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. "జన్మనిచ్చిన ఆ మహనీయుడ్ని ఆయన స్వర్గస్తులైన ఈ రోజున స్మరించుకుంటూ..." అంటూ చిరు ట్వీట్ చేశారు. అదే సమయంలో తన మామ అల్లు రామలింగయ్యకు కూడా చిరంజీవి నివాళులు అర్పించారు. ఇక చిరంజీవి సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఆయన 'బింబిసారా' ఫేం వశిష్ఠ దర్శకత్వంలో 'విశ్వంభర' మూవీ చేస్తున్నారు. ఆ తర్వాత మరో యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలాతో సినిమా చేయనున్నారు. ఇటీవలే అధికారికంగా ఈ ప్రాజెక్టుపై ప్రకటన కూడా వచ్చింది. నేచురల్ స్టార్ నాని ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇలా యువ హీరోలకు పోటీగా చిరంజీవి వరుసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు.




# సంక్రాంతికి వస్తున్నాం.. ఊరమాస్ పొంగల్ సాంగ్

సంక్రాంతికి ఈసారి టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవబోతున్న సినిమాలలో వెంకీ సినిమా ఒకటి. ఫ్యామిలీ ఆడియెన్స్ లో వెంకీకి ఎలాంటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక విక్టరీ వెంకటేశ్, ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రలలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న "సంక్రాంతికి వస్తున్నాం" సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే.

ఇక ఈ చిత్రాన్ని 2025 జనవరి 14న సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తోంది. "ఎఫ్2", "ఎఫ్3" లాంటి హిట్ చిత్రాల తర్వాత వెంకటేశ్ – అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌ని అందించబోతుందని చిత్రబృందం ఆశాభావంతో ఉంది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ ప్రారంభమైనప్పటి నుంచే ప్రేక్షకుల్లో భారీ ఉత్సాహాన్ని రేకెత్తించాయి. ప్రత్యేకంగా విడుదల చేసిన "గోదారి గట్టు" పాట యూట్యూబ్‌లో 50 మిలియన్ వ్యూస్‌ను దాటడంతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. సీనియర్ హీరోల కేటగిరీలో ఇలాంటి రికార్డును సాధించిన పాటగా "గోదారి గట్టు" నిలిచింది. అలాగే మీను సాంగ్ కూడా బాగా వైరల్ అయ్యింది.ఈ సినిమాకు భీమ్స్ అదిరిపోయే ట్యూన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా మరో ఊరమాస్ సాంగ్ ను విడుదల చేశారు. బ్లాక్ బాస్టర్ పొంగల్ అంటూ సెలబ్రేషన్స్ లో వచ్చే ఈ పాటను హీరో వెంకటేష్ పాడడం విశేషం. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సునామీలా వచ్చే బీట్స్‌తో పాటను ఒక పండుగలా మార్చేశారు. వెంకటేశ్ తనదైన శైలిలో పాటను పాడడమే కాకుండా, తన నృత్యంతో నరా

ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ఈ పాటలో ఆయన ఎనర్జీ ప్రేక్షకులను థియేటర్లలో సందడిగా ఉంచనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పాటలో "సరస్వతిపుత్ర" రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం సింప్లిసిటీతో, వినసొంపుగా ఉంటుంది. ఇప్పటికే విడుదలైన "మీను" పాటతో పాటు తాజా "బ్లాక్‌బస్టర్ సంక్రాంతి పాట" సంక్రాంతి ఉత్సవాలకు మరింత వైబ్ తీసుకు వచ్చాయి.

ఈ పాటలు ప్రేక్షకుల అభిరుచిని దృష్టిలో పెట్టుకుని రూపొందించబడటంతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. థియేటర్లలో ఈ పాటలు పెద్ద పండుగలా ప్రేక్షకులను ఊపేయబోతున్నాయి. దిల్ రాజు ఈ చిత్రానికి ప్రత్యేకంగా భారీ బడ్జెట్ కేటాయించి రూపొందిస్తున్నారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ సినిమా దిల్ రాజు కెరీర్‌లో మరో ముఖ్యమైన సినిమా అవుతుందని భావిస్తున్నారు. ప్రొడ్యూసర్ శిరీష్ మాట్లాడుతూ, "సంక్రాంతికి మా సినిమాతో ప్రేక్షకులకు సరదా, కుటుంబ అనుబంధాలను అందించబోతున్నాం" అన్నారు.సంక్రాంతి బరిలో ఇతర సినిమాలతో పోటీపడుతున్న "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా దానికి తగ్గట్టుగా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా తెరకెక్కుతోంది. వెంకటేశ్ ఎనర్జీ, భీమ్స్ సంగీతం, అనిల్ రావిపూడి దర్శకత్వం కలిసి సంక్రాంతి బరిలో ఈ సినిమాను ముందుండేలా చేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సంక్రాంతికి ఈ సినిమా థియేటర్లలో సందడి పండగను తీసుకురానుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# సలార్‌లో మిస్ అయినా రాజాసాబ్‌లో నిలిచింది



తమిళ్‌లో స్టార్ హీరోలకు, సూపర్ స్టార్ హీరోలకు జోడీగా నటించడం ద్వారా టాప్ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ మాళవిక మోహనన్. ఈ అమ్మడు చాలా ఏళ్లుగా తెలుగు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టడం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తుంది. తెలుగు లో ఈ అమ్మడు ఒక్క సినిమా చేయకున్నా మంచి గుర్తింపును దక్కించుకుంది. డబ్బింగ్ సినిమాలతో దక్కిన గుర్తింపుతో టాలీవుడ్‌లో మంచి ఎంట్రీకి ఈ అమ్మడు ప్రయత్నాలు చేసింది. సలార్ సినిమాతోనే తెలుగు ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ అమ్మడు కొన్ని కారణాల వల్ల తప్పింది. కానీ అదృష్టం కొద్ది రాజాసాబ్ సినిమాతో ప్రభాస్‌తో కలిసి టాలీవుడ్‌లో అడుగు పెట్టబోతున్నందుకు చాలా సంతోషంగా ఉంది అంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ మాట్లాడుతూ... నాకు బాహుబలి 1 మరియు బాహుబలి 2 సినిమాలు అంటే చాలా ఇష్టం. అప్పటి నుంచి ప్రభాస్ గారితో వర్క్ చేయాలని కోరుకున్నాను. ఆయన అంటే అమితమైన అభిమానం నాకు ఉంది. అందుకే ఆయనతో వర్క్ చేయడం కోసం ఎదురు చూశాను. అనుకోని అవకాశం అన్నట్లుగా ఒకసారి ప్రశాంత్ నీల్ సర్ సలార్ సినిమాలో నటించాలి అంటూ అడిగారు. తాను సైతం సినిమా కోసం రెడీ అన్నట్లుగా ఎదురు చూశాను, కానీ కొన్ని కారణాల వల్ల సినిమాను చేయలేక పోయాను. కానీ కొన్నాళ్ల తర్వాత మారుతి సర్ కాల్ చేసి రాజాసాబ్ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు.ప్రభాస్ సర్‌తో నటించాలి అనే కోరిక రాజాసాబ్ తో తీరింది. ఆ సినిమాలో తన పాత్ర గురించి ఇప్పుడు చెప్పలేను. కానీ సినిమా చాలా బాగుంటుంది అని హామీ ఇచ్చింది. షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది అని, తన పోర్షన్ షూటింగ్ సైతం పూర్తి అయ్యిందని చెప్పుకొచ్చింది. త్వరలోనే సినిమా నుంచి మారుతి గారు అప్‌డేట్ ఇస్తారని ఆమె హామీ ఇచ్చారు. ప్రభాస్ కెరీర్‌లో ఇదో స్పెషల్ మూవీగా ఉంటుంది అంటూ యూనిట్ సభ్యులు పదే పదే చెబుతున్నారు. కనుక ఈ సినిమా కచ్చితంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అంటూ ఫ్యాన్స్‌తో పాటు ప్రతి ఒక్కరూ చాలా నమ్మకంగా చెబుతున్నారు. రాజాసాబ్ సినిమాలో ప్రభాస్‌తో పాటు సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇక హీరోయిన్‌గా మాళవిక మోహనన్‌తో పాటు నిధి అగర్వాల్ రిద్ధి లు నటిస్తున్నారు. తమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్లాన్ చేస్తున్నారు. సలార్, కల్కి 2898 ఏడీ వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాల తర్వాత ప్రభాస్ నుంచి రాబోతున్న సినిమా ఇదే కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. 2025లోనే రాజాసాబ్ తో పాటు హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఫౌజీ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

ప్రముఖ ఎంటర్‌టైన్మెంట్ పోర్టల్ ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ ప్రతి సంవత్సరం దేశంలోని సినిమాల క్రేజ్ గురించి సర్వే నిర్వహించి.. మోస్ట్ పాపులర్ విభాగంలో టాప్ పొజిషన్‌లో ఉన్న సినిమాల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఏడాది మోస్ట్ పాపులర్‌గా నిలిచిన సినిమాల జాబితాను ఐఎండీబీ విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం అగ్ర స్థానంలో ఉండగా.. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న 'స్త్రీ 2' రెండో స్థానంలో నిలిచింది. ఇక టాప్ టెన్‌లో ఉన్న సినిమాలు ఒకసారి చూసుకుంటే.! ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడీ. ది గ్రేట్ లెజెండ్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, హీరోయిన్ దీపిక పదుకొనే వంటి గొప్ప యాక్టర్స్ నటించిన ఈ చిత్రం జూన్ 27 న ప్రపంచవ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.1300 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం 2024 ఐఎండీబీ మోస్ట్ పాపులర్ సినిమా విభాగంలో టాప్ పోజిషన్‌లో నిలిచింది.

# నెంబర్‌వన్ స్థానంలో నిలిచిన కల్కి 2898 ఏడీ చిత్రం



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613